
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ములుగులోని శివాలయం వద్ద మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

# ఊరూవాడ.. పూల వనమై..

## ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం

తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి.. వీధులు, కూడళ్ల వద్ద ఒక్కచోటుకు చేర్చి.. 'శ్రీగౌరి నీ పూజ ఉయ్యాలో' అంటూ సాగిన ఆడబిడ్డల ఆటపాటలతో 'ఎంగిలిపూల' వేడుకలు జిల్లాలో శనివారం అంబరాన్నంటాయి. మహిళల బృందగానాలతో పల్లె, పట్టణం తేడాలేకుండా మార్మోగాయి. ఇక సద్దుల దాకా ఉత్సవాలు కనులపండువలా కొనసాగనున్నాయి..

- నమస్తే నెట్‌వర్క్


భూపాలపల్లి రెడ్డి కాలనీలో..


ములుగులో బతుకమ్మలతో వస్తున్న మహిళలు


టేకుమట్ల; బతుకమ్మ ఆడుతున్న మహిళలు


భూపాలపల్లిలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు


బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు


ములుగు శివాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


భూపాలపల్లి సీ-2 క్వార్టర్స్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఏటూరునాగారం : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# ప్రచారంలో దూసుకుపోవాలి

- **రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారావు**
- **ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశం**

ఏటూరునాగారం, అక్టోబర్ 14 : బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి బడే నాగజ్యోతి ప్రచారంలో కార్యకర్తలు, నాయకులు దూసుకుపోవాలని రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఓటరుకు వివరించాలన్నారు. ఈ ప్రాంతం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందడానికి బీఆర్ఎస్ పార్టీనే ప్రధానంగా వారు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, దీంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందడంతో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చెంతకు వస్తాయన్నారు. రైతులకు ఉచితంగా 24గంటల పాటు విద్యుత్‌ను వ్యవసాయానికి అందిస్తున్నామని, ఈ ప్రాంతంలో మిర్చి సాగు చేసే రైతులు ఎక్కువగా ఉన్నారని వారికి ఈవిషయాన్ని నాయకులు, కార్యకర్తలు గుర్తు చేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కోనేరు నగేశ్, కూనూరు మహేశ్, సర్దార్ పాషా, తాడూరి రఘు, కర్ర రవీందర్, ఈసం స్వరూప, అల్లంల చంటి, బెడిక రమేశ్, జిట్ట ఈశ్వర్, రాజు, తిరుపతమ్మ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు, పక్కన రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్